## 549 క్రీస్తునందు బాలలు ఒక్కటే

రా –యదుకులకాంభోజి (చాయ : తనువు నాదిదిగో) తా–త్రిపుట

ఏ దేశస్థులమైన – ఏ జాతి మనదైన –యేసులో మన మొక్కటే = ఏకమై బాలల మెల్లరమును తండ్రి – నెంతో స్తుతించుచు నెప్పుడు బాడుదము ॥ఏ॥

1. పలు దేశములలోన పన్నుగ దేవుని – ప్రార్థించెడి బాలలం = పరమ తండ్రీ మాలో – ప్రతివారి దీవించు – బహుగా నీ దినమనుచు – బ్రతిమాలి వేడుదము ॥ఏ॥

2. బహు దేశములలోన –పలువిధములగు పనులు – పరగజేసెడి బాలలం – ప్రభుడే యేసుని కొఱకే – ప్రపంచమంతటిని– బాగుచేయను మిగుల – ప్రయాసపడుదము ॥ఏ॥

– సి.విజయ చార్లెస్

## 550 యేసు నా కొరకు ప్రాణమిచ్చెను

కల్వరియున్నంత దూరం వెళ్లెను – నా కొరకు నా కొరకు – కల్వరి యున్నంత దూరం వెళ్లెను – నా ప్రియ రక్షకుడు ॥

1. తన రక్తమెంతో ధారపోసెను – పోసెను పోసెను – తన రక్తమెంతో ధారపోసెను – నా ప్రియ రక్షకుడు ॥

2. నా పాప శాపమంత క్రీస్తు బాపెను – బాపెను – బాపెను – నా పాప శాపమంత క్రీస్తు బాపెను – నా ప్రియ రక్షకుడా ॥

3. చావును జయించి మరల లేచెను – లేచెను లేచెను = చావును జయించి మరల లేచెను – నా ప్రియ రక్షకుడు ॥

4. తన యాత్మతోడు సమకూర్చెను –కూర్చెను కూర్చెను = తన యాత్మతోడు సమకూర్చెను – నా ప్రియ రక్షకుడు ॥

5. నీతి త్రోవయందు నన్ను నడ్పును – నడ్పును నడ్పును = నీత్రి త్రోవ యందు నన్ను నడ్పును – నా ప్రియ రక్షకుడు ॥



6. మరల వచ్చి తన యొద్ద చేర్చును – చేర్చును చేర్చును = మరల వచ్చి తన యొద్ద చేర్చును – నా ప్రియ రక్షకుడు ॥

7. శృంగారమైన మోక్షం నాకు చూపెను – చూపెను చూపెను = శృంగార మైన మోక్షం నాకు చూపెను – నా ప్రియ రక్షకుడు ॥

– ఎవిలిన్ ప్రీస్ట్

## 551 ఏలపాట

రా –శంకరాభరణము తా–అట

కన్యా గర్భమున బుట్టి – కరుణగల్గు బాలుండవైన – కన్యా సుతుండ నిన్నే నమ్మితి – నో యేసునాథ – కన్ను లెత్తి మమ్ముఁ జూడుము ॥కన్యా॥

1. బాల ప్రాయమున నేను – బాగుగా నీ పాద సేవc జాలజేసి యున్న వా డనుగా – యో యేసు నాథ – చాల దయతో మేలు చేయుమి ॥కన్యా॥

2. ఇంపైనట్టి మరియ తనయ – యిహము పరము నేలు బాల – సొంపుగా నీ ప్రాపే గోరితి – నో యేసునాథ – చెంపc గొట్టి బుద్ధి చెప్పుము ॥కన్యా॥

3. తుంటతనము చేత జగము – తంటాచేసి తిరుగుచుంటి – నంటిన మాయల బాధల – నో యేసు నాథ – యంటుc బాపి జంటజేయుము ॥కన్యా॥

4. మింట నుండి నీవు వచ్చి – మంటి పైని బాలుండ వగుచుc – గంటి కింపు గాను నడిచితి – వో యేసు నాథ – కానుపర్చి తోవు త్రోవను ॥గన్యా॥

– మిక్కిలి దేవసహాయము

## 552 అభినయ క్రిస్మస్ గీతము

బాల యేసుని జూడరే కరు – ణాల వాలని బాడరే = కాల పూర్ణత జూచి దేవుడు – కొమరుడై జన్మించెనే ॥బాల॥

1. దూతలారా రండి రండి – బేతలేమున బుట్టిన = నూతనాద్భుత శిశువు జూచి – స్తోత్రగీతముల్ పాడరే ॥బాల॥

2. గొల్లలారా రండి రండి – గొప్ప యుత్సవ మొందరే = ఎల్ల జనులకు రక్షణంబని – యంతటను చాటించరే ॥బాల॥